# (అగ్ని) పరీక్షలు



అన్వేషి

జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం
శేషాద్రిపురం.

ప్రధానోపాధ్యాయులు,
జిల్లా పరిషదున్నతపాఠశాల,
సూరాపేట.

విష: 1967-68 సాలుసరిపరీక్షలు, పర్యవేక్షకుల నియామకము ఉత్తరువుల జారీ.

సూచ: 609/67 తా. 2-2-68 నాటి జిల్లావిద్యాశాఖాధికారిగారి ఉత్తరువు.

1967-68 సాలుసరి పరీక్షల సందర్భముగ మీ పాఠశాలలోని ఈ క్రింది ఉపాధ్యాయులను తమాషివసల్లె పరీక్ష కేంద్రములకు పర్యవేక్షకులుగా నియమించనైనది. తే 28-3-68 ప్రారంభము కానున్న పరీక్షలకు హాజరగుటకు వీలుగా సదరు ఉపాధ్యాయులను తే 28-3-68 దీ 12 గం॥ లకే వారి ఉద్యోగ కార్యకలాపముల నుండి విడుదల చేయవలసినది.

పరీక్ష పర్యవేక్షకులకు మామూలు ప్రకారము దారిబత్యము, దినబత్యము యివ్వబడును.

విద్యాశాఖాధికారి
శేషాద్రిపురం

పర్యవేక్షకులుగా నియమితులైన ఉపాధ్యాయులు.

1. శ్రీ కా. దయానిధి. బి ఎ బి. టి.
2. శ్రీ వ. పరంధామయ్య తెనుగు పండితుడు
3. శ్రీ కో శంభులింగం. బియస్సి. బిటి.

జిల్లా విద్యాశాఖాధికారిగారికి
శేషాద్రిపురం

అయ్యా,

విష : సాలుసరి పరీక్షలు - పర్యవేక్షకుల నియామకము - ఉపాధ్యాయుల యిబ్బందులు-ఒక విజ్ఞాపన-సమర్పితం.

గతదిన రెండు మూడేళ్ళుగా జిల్లాలోని పరీక్షకేంద్రములలో ఉపాధ్యాయుల కెదురైన అనుభవాల దృష్ట్యా ఇకపైన అట్టి కార్యకలాప స్వీకరించుటకు మేము కారుదు. మా లోకతను రెండు మాసముల క్రిందటనే తమకు లిఖితపూర్వకముగా తెలుపుకొన్నాము. విలువలేని విస్తారము గనుక, తీవ్ర రోగముతో బాధపడుచున్న తండ్రిని కనిపెట్టుకొని వుండవలసి ఉన్నదని ఒకరమున్నా, కుమార్తెకు వివాహకార్యము నెరవేర్పవలసి ఉన్నదని ఒకరమున్నా, హాస్యల వరాలవలాష్టల మున్నగాగల రుగ్మతల ద్వారా స్వయముగా బాధ ఎడతెగని యాతనకు లోనైవున్నట్లుగా ఒకరమున్నా, పైనపేర్కొన్న లిఖితపూర్వక సంజాయిషీలో కారణములను గూడా ఉదహరించుకున్నాము. ప్రాణమునకు, విత్తమునకు, మానమునకు భంగము కలుగు సమయములలో విరామేసణీము మగ అవశ్యమాడవచ్చునన్న సూక్తి ఒక్కటే మాకు సందర్భమున శ్రీరామరక్ష (చూడుడు : శుక్రనీతి - వామనావ

వార పుత్రము - (శ్రీ మదాంధ్ర మహా భాగవతము)

పరు పరాభవము భూరముగాకుండ గనే చిరసైకెగ్గిరు కొమము హాస్యాస్పదము. అంతటి దూరదృష్టితోనే వ్రాన హారించి వచ్చెదికి. ఈ పరీక్షం గండము విడువకుండా చెప్పుంటివచ్చి మమ్ములను వచ్చి వల్లాస్పదమైన కేవలము మా దురదృష్టము.

అందువలనే

పులిమీద పుట్రవలె,
అగ్గిపైన గుగ్గిలమువలె
కడుపులో అధికమాసమువలె,
గోరుగులేకుండా బయశేరిన దరిద్రుని తలపైన పిడుగండ్ల వానవలె.

మరియ్ని

పుండుమీద కారముచల్లినట్లు,
బట్టతలపైన తాటికాయపడినట్లు,
గొడుచుట్టకు రోకటిపోటుకగిలినట్లు,

మమ్ములను ఏరికోరి తలమాసినవల్లె పరీక్షాకేంద్రమునకే ఎన్నిక చేయుట ఈ జన్మమునందో, లేదా గతజన్మమందో తెలిసియో, తెలియకయో మేము చేసిన పాపమునకు పలితముగా భావించుచున్నాము. చివరి పరీయత్తలో పాఠము చెప్పుటకు ఒదకింది యుండునేమో అంతేగాని చిరకాలముగా ప్రబలము రోచుకున్నవారముగాము. ప్రధానోపాధ్యాయుండారు వంటయములు ఆడుగు వన్నీడు బోధనలో పటిపెంచ్చించి యుండునేమో అంతేగాని వగరిపేషములతో దగాకోరుతనముంతు చిగి కొంతలను వేలముట్టముచేసిన వారము గాము. పిల్లలవ్యాసముల పుస్తకములలో వ్రాయగా మిగిలిన కాగితములను సంగ్రహించుకొని యుండునేమో అంతేగాని, ప్రజాద్రవ్యమును స్వంతబొక్కనములోనికి దలుపరచుకొన్న వారము గాము. బ్రతుకుగడచుటకై, పొట్టపూడుటకై మార్గాంతరములేక ఉపాధ్యాయవృత్తిని చేపట్టిన నేరమునకై మాకిట్టి దారుణమైన శిక్షవిధింపబడుట విధివైపరీత్యము.

ఈ సందర్భములో తలమాసినపల్లె పరీక్షాకేంద్రము గడించుకొన్న కర్త్రప్రతిష్ఠలను గురించి తమకు మనవిచేయుట - [illegible] జ్ఞప్తికితెచ్చుట అప్రస్తుతము కాదని భావించుచున్నాము.

పరీక్షగదిలో పిల్లికూతలు వినిపించుట, సర్వేక్షకుల దుస్తులలో వెనుక భాగము సిరామరకలతో అలంకరింపబడుట, వారి తేబులలో తేళ్ళువిడువబడుట మున్నగు స్వల్పవిషయములను గురించి మేము వాకొనుటలేదు అవి అల్లరిపిల్లల చిల్లరమల్లర చేష్టలు మాత్రమే!



అంతకు మించిన ఉపద్రవములు (దృష్టాంతములతో సహా)

వెంబడి ఒకటి: బూహ్మం హదులెక్కల టీచరు శివకామయగారి నోరు.

వరుస నోటిలో పూర్వము వికారముగా ముప్పది రెండు పండ్లుండెని. వాటిలో పైవరుస ముందుభాగములో నాలుగు పండ్లు అకాలపతనము చెందుటకు కారణము ఆయనగారి చాదస్తమనియే చెప్పవలసియున్నది. కుర్రవాడు కేవలము చదివి పరీక్షలో కృతార్థులు కానలేవన్నది ఈయన సిద్ధాంతం. [illegible] చూపిన వల్లె పరీక్షాకేంద్రములో బొత్తిగా చోటులేకన్న విజ్ఞాన సంహారము బొత్తిగా పెడచెవిని పెట్టుటవలన కలిగినదే ఈ దంతభంగము.

దృష్టాంతం రెండవది: రామాపురం తెలుగు పండితులు శ్రీమాన్ కృష్ణమాచార్యులవారి బట్టతలపైన వివ్వష్టముగా కానవచ్చు బొప్పెలు [illegible] మచ్చ. ఆచార్యులవారు కొక్కింతసెపుడు గండుగాని, ఆయనకన్నులు మాత్రము


మా కాతాదార్లకు సంక్రాంతి శుభాకాంక్షలు

ఎల్లప్పుడు

**కృష్ణవేణీ - లాహోజి**

**వక్కపొడినే వాడండి**

రుచికి, పరిమళమునకు ప్రఖ్యాతి గాంచినది
మావద్ద: అన్ని రకముల పాన్‌పొసర్సు. పాన్ పేస్టులు పాన్ క్రీమ్సు, పాన్ మసాలా వరవమైనధరలకు అన్నిషాపులలో లభించును.
తయారుచేయువారు:

**శ్రీ రాజేశ్వరి నట్ పౌడరు కంపెనీ**

రామచంద్రరావు పేట -- ఏలూరు



మొక్కలి పడెనె నవి. ఆ కన్నులను మూసివుంచు కొనకపోవడమే ఆయన దోషము. మున్నెమార్కుల పరీక్ష పత్రములో ప్రశ్నోత్తరము 'ఎ' అయినచో ఒకప్రేలు 'బి' అయినచో రెండు ప్రేళ్ళు, 'సి' అయినచో తలప్రదిన్నులు, 'డి' అయినచో పెదవి విరుచుట.... ఈ రీతిగా ఆ ప్రతిహతముగా సాగిపోవు చుండు సాత్వికాభినయమును చూచి ఆనందించుపాటి రసికత్వము ఆచార్యుల వారికే లేకపోయినది, అందుకు ఫలితము పిదివెంట వచ్చుచుండగా రివ్వునవచ్చి ఆచార్యుల వారిపై పడ్డ శిలావరము!

దృష్టాంతం నెంబరు త్రీ: నేలనేము లపల్లి హిందీమాష్టారు తురోజీరావుగారి కుంటికాలు. రావుగారికి సులోచనములు లేనిదే లోకమే లేదు. అతివిచిత్రముగా ఆ సులోచనములు మాయమగుటవలన ఆయనకు నిలువులోతు పైదుకాలన గూడా రోడ్డునలెనే కనిపించినది కుంటి కాలు అనాటి దురవస్థ ప్రకాశము

పెయ్యిదృష్టాంతము లెందుకు! ఒక్కమాటలో చెప్పవలెనన్నచో ఈనాటి పరీక్షకేంద్రములు టిక్కెట్టివు సినిమాలలో గజరొంగల భూ గృహములవంటివి. విద్యార్థులు వదరు భూ గృహములలో నిరుపయోగముగా పేర్చిపెట్టబడిన ఖాళీ పీపాలు. తోలు. తీరువాలు, పెట్టి, కొయ్య పెట్టెలవంటి వారు. ఇది ఎప్పుడు పైన విరుచుకుపడునో చెప్పలేము. ఏ సంతమునాటున, ఏటికిర్ మాటున, ఏక్షణమున ఎట్టి అపద దాపురించునో దర్గాన్యాము. ఇట్టి పరిస్థితులలో — ఉపాధ్యాయులు పరీక్షకేంద్రములకు సాగనంపు టకు ముందుగా, వారి మాన ప్రాణము లకు యించుక భద్రత చేకూరు నేరవు కొరకై ఆలోచింపగలరని తమ దివ్య చిత్తమునకు విజ్ఞాపనము చేసికొనుచు న్నాము వెళ్ళినవారు వెళ్ళినట్టే తిరిగి వచ్చుటకై, అనగా శరీరాంగముల పరి రక్షణకై ఒక్కొక్క ఉపాధ్యాయునికి కనీసము ఒక్కొక్క రక్షకభటుని నియ మించుట ఈ సమస్యకు సముచిత పరి ష్కారముగా వచ్చును. ఇదివరకు ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, గవ ర్నర్లు మొదలైనవారికే అంగరక్షకులుం డుట పరిపాటి. పైన పేర్కొన్నసూచన అమలు పరచబడినచో బడిపంతుళ్ళకు గూడా అంగరక్షకుల నేర్పరచిన ఘనత ప్రపంచంలో చరిత్రలో బహుశా మున్ముందుగా మనకే దక్కునని విన్నవించుకొను విధేయులు.

జి. న. ఉ. పాఠశాలం
నగరాపేట
కా, దయానిధి
ప. వరంధామయ్య
కొ. శంభులింగం.

### 3

పంచి
జిల్లా విద్యా శాఖాధికారి
శేషాద్రి పురం
కు
జిల్లా రక్షకభట శాఖాధికారి
శేషాద్రిపురం
అయ్యా,

విష: గాలివాన పరీక్షలు — పరీక్షాకేంద్రములో ప్రవేశ బాలుడు — పేరా వరం — ఉపాధ్యాయుల అంగీకారము — అంగరక్షకులకై రక్షకభటుల నియామకం — ఒక అభ్యర్థన.

చినికిచినికి గాలివాన అయినట్లుగా గడచిన వారుగ దేశమునందలి పరీక్ష కేంద్రములలో రగులుకొనుచూ వచ్చిన ఉపద్రవాల దృష్ట్యా ఈ సంవత్సరము ఒక్కొక్క ఉపాధ్యాయునికి ఒక్కొక్క రక్షకభటుని అంగరక్షకుడుగా నియమించుట అత్యవసరమని తెలుపుచున్నది. ఇందులకై తమ సహకారమును సకాలములో అందజేసి విద్యాశాఖవారికి తోడ్పడగలరని విశ్వసించు.

జిల్లా విద్యాశాఖాధికారి
శేషాద్రిపురం.

### 4

పంచి
జిల్లా రక్షకభటాధికారి
శేషాద్రిపురం
కు
జిల్లా విద్యాధికారి
అయ్యా,

విష: పాలునరి పరీక్షోదంతం ఉపద్రవ నివారణకై రక్షకభటుల సహకారం — అభ్యర్థనకు అంగీకారం — క్రొత్త పరిస్థితులలో వశోదాలవిషయములో ఒక్కింత జిజ్ఞాస—

సంద: 22-2-68 నాటి తమలేఖ—

పరీక్షకేంద్రములలో యిదివరకు ఒక్కొక్క గదిలో ఒక్కొక్క ఉపాధ్యాయుడు మాత్రమే గస్తీతిరుగుట సహజమై యుండెడిది. రక్షకభటుల నియామకము జరిగిన తర్వాత ఏర్పడగల క్రొత్త పరిస్థితులలో ఇద్దరు వ్యక్తులు (ముందుగా ఉపాధ్యాయుడు అతని వెనుక రక్షకభటుడు) అప్రమత్తులై బరాయలు సల్పవలసియున్నది. ఒక విద్యార్థి కాపీకొట్టుచున్నాడు, ఒక విద్యార్థి పర్యవేక్షకునిపైన సివంగిలా విరుచుకపడి నాడు, లేదావడలేను.... మున్నగు దర్య

ఉపకేంద్రములవల్ల అభిప్రాయ భేదములు కలిగినప్పుడు ఏ అధికారితో ఎవరి అభిప్రాయమునకు విలువనిచ్చి అనుసరించ వలెనన్న విషయము యుక్తమైన అవగాహ నగా వివరించ వలసియున్నది. అంగరక్షకులవలె కేవలము అంగము రక్షించువారని గాక ఆయుధముల చేత గలవారని గానీ యుక్తముగ భావించరాదు. రక్షక భటులతో రక్షకులే ముఖ్యులై నటో, సారధి రథికులతో రథికునికే ప్రాధాన్యమున్నటో యుక్తముగ రక్షక భటులే ప్రముఖవ్యక్తి అన్నది తేట తెల్లము. ఈ క్రొత్తదారు తగినట్లుగా పరీక్షా కేంద్రములందు రక్షకభటులకు యథోచిత సమాదరణము లభించుట వాంఛనీయము. ఈ విషయమును విద్యా శాఖయందలి ఉద్యోగులకు తెలియజేయ గోరు.

జిల్లా రక్షకభట శాఖాధికారి
శేషాద్రిపురం.

5

నుండి

శ్రీ. సత్యమూర్తి
డిపార్టుమెంటల్ ఆఫీసరు
తలమాసినపల్లె పరీక్షా కేంద్రము

కు

జిల్లా విద్యాశాఖాధికారి
శేషాద్రిపురం

అయ్యా,

ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలు—తలమాసిన పల్లె పరీక్షా కేంద్రము — పరీక్షల నిర్వహణలో విమర్శ విధానము— ఒక నివేదిక— సమర్పణ.

సంత : Roc 8284/25-2-68 నాటి తమరి ఉత్తరువు.

వర్ష శేషము పాలితికి అగ్నిపరీక్షా కేంద్రముగా వుండూవచ్చిన తలమాసిన పల్లె పరీక్షా కేంద్రములో రక్షకభటుల విజయాగమము తరువాత నెలకొన్న అద్భుత వాతావరణమును గురించి క్రింది నివేదికను సమర్పించుటకో గలుగు తున్నందుకు ఈ దిగువనామాదారుడు అమందానంద కందళిత హృదయార విందుడగుచున్నారు.

అవకాశములు తరచుగా రావు. వచ్చిన అవకాశమును సద్వినియోగ మొనర్చుకొనుట ధీమంతుల లక్షణము. రక్షకభటులే కోవకు చెందినవారనుట వట్టి సహరోక్తి. ఒకరాతితో రెండు పిట్టలను గొట్టుటయే గొప్ప నేర్పరితన మని పెద్దలు చెప్పియుండుటగా, రక్షక భటులు తమ కర్తవ్యమును క్రమశిక్షణాయుతముగా నెరవేర్చి అటు విద్యార్థులకు, అటు పురజనులకు, మిగుల మిక్కిలి ప్రభావోత్పాద్యమునకు కూడా సమ్మోదము కలిగించ గలిగిరనుట ఈ నివేది కతో సువర్ణాక్షరములతో లిఖించ దగిన విషయము.

అతి విల్లనగా - -

తేలు కుట్టింపులు, దొంగతనములు, దోపిడీలు, దొమ్మీలు మున్నగు నేరముల తోనే వ్యవహరించ వలసియున్న రక్షక భటులకు చిన్న చిత్తుకాగితములతో గట్టిగా సంబంధాలున్న పెద్ద కాగితము లలో విశదముగా వ్రాయుట ఏమాత్రము చిన్న తప్పిదముగానే నమో తోచక పోవుటలో యబ్బురములేదు. చొక్కా చేతుల మడతలలోను, పాంటువెనుక జేబులలోను, అందులకని ఏర్పాటు కమర్చుకున్న పొరుగులలోను దాచుకున్న చిత్తు కాగితములను వెలుపలికి తీయుట, వాటిని అట్టలక్రింద, చొక్కాలమాటున దాచుకొనుటకై వివిధ ప్రయత్నములు చేయుట, కిమ్మనక ఛాయాగ్రాహక యంత్రములుగా మార్చి చిత్తుకాగితముల లోని విషయములను గురుపెట్టుకొనుట, క్రిందుగా వడని ముష్టికొరకు ఉమ్మి పేసినట్లుగా ఆ గురుపెట్టుకున్న విషయ ములను తెల్ల కాగితములపైకి ఎక్కించుట మున్నగు తతంగములను చూడగా, చూడగా రక్షక భటులకు విద్యార్థులపట్ల కలిగినది ఎనలేని జాలిమాత్రమే. విద్య యందు విద్యార్థులు ప్రదర్శించుచున్న ఈ మిక్కుటమైన శ్రద్ధాసక్తులు అవ శ్యము ప్రోత్సహించ దగినవని రక్షక భటులు భావించుట వలన ఈ చిత్తు కాగితముల పరిశ్రమ మరింత మమ్మ రముగా కొనసాగుటకు వీలేర్పడినది. చిట్టచివరివాటికి దస్తూరీల కదుపులు, చెత్తబుట్టల గర్భకోశములు, బీరువాల పైభాగములు నిండి పోవుటయేగాక, పాఠశాల ప్రాంగణమంతటా నిండి పోయిన ఈ చిత్తు కాగితముల కృత


విజయలక్ష్మి లిథోవర్క్సు
హనుమాన్ పేట
విజయవాడ-3
సంక్రాంతి శుభాభివందనలతో

మీకు కావలసిన - వివిధరములైన వాల్ పోస్టర్లు - పై జాబులోను - అందముగా తయారుచేసి సకాలములో సప్లై జేయుటయే మా ప్రత్యేకత.

క్రాంతు పెకలించి దూర ప్రాంతములకు తరలించుటకు లారీల సహాయమునే అపేక్షించవలసి వచ్చినది.

తలమానిన పల్లెలో ఎండలెక్కువ. ఈ సంవత్సరము మరింత దారుణము. అనేక పానకములు, షరబతులు, పండ్ల రసములు, మొదలగు శీతల పానీయములు ఎడతెగకుండా లోపలికి పంపుతూవచ్చిన పురజనుల ఔదార్యము వలన ఈ పరీక్షకేంద్రము వేసవి విశ్రాంతి కేంద్రమువలె ఒప్పారినదనుట నిర్వివాదాంశము.

తలమానిన పల్లెలో పూటకూటి ఇండ్లు తక్కువ. ఉన్న కొద్దిపాటి హోటళ్ళలో చేయబడు తిండి సంమాన పాలు భుజింప దగినది. ఇట్టిచోట ఆఫీసు రూం వెనుకవైపునగల తాటియాకు పాకలో గాడిపొయ్యి తవ్వించి, వంట బ్రాహ్మణుని నియమించి, స్వంత పర్యవేక్షణ క్రింద పూటకొక రకమైన టిఫిను కారములతో సహా దివ్యమైన భోజనమును పెట్టించిన యిత్పరి ప్రధానోపాధ్యాయుని అతిథి పూజాపరతంత్రత శ్లాఘ్యపాత్రము.

రాజ్యము వీరభోజ్యమైనట్లే యిందు భోజనమున్నూ; వీరులవలె ఛాతిని విరచుకుని, మీసములు మెలిపెట్టుకుని మసలుచున్న రక్షక భటులకు అడుగులకు మడుగులతో సహా మొదటిపంక్తి భోజనములు లభ్యముకాగా, బిక్కు బిక్కుమన్న చూపులతో కృంగిపోయిన బాలికలతో దేబిరించుచున్న పరీక్ష పర్యవేక్షకులకు అవశేష భోజన పదార్థములు మాత్రమే దక్కుట చేసుకున్న వారికి చేసుకున్నంత యను కర్మ సిద్ధాంతమునకు ప్రత్యక్ష తార్కాణము.

విద్యార్థులు, ప్రధానోపాధ్యాయునికి పురజనులకు మధ్య పరస్పర సహకారము గగన కుసుమమని యిదివరకు భావింపబడుచుండెడిది. ఈ బాటిలో నది కేవల మనోహాయని తేలిపోయినది. ఇందులకు కారణము రక్షకభటుల నియామకము తరువాత తలమానిన పల్లె పరీక్ష కేంద్రము—పాము పడగక్రింద కప్ప, పులి ఒడిలో మేక, సింహపు జూలు క్రింద జింకపిల్ల నిర్భయముగా, నిశ్చింతగా మనగలిగిన కణ్వాశ్రమమువలె పేరు పొందుటయే!

సమస్త లోకమున్నూ సుఖించుగాక అన్న పెద్దల శాంతి వాక్యమునకు అనుగుణ్యముగా తలమానిన పల్లె పరీక్షా కేంద్రమున నెలకొన్న అత్యద్భుత ప్రశాంత వాతావరణము వలన పరీక్షల నిర్వహణలో రూపొందింపబడిన ఈ క్రొత్త విధానము విద్యార్థుల యొక్క సమస్యలన్నింటినీ తీర్చగలిగి ఉభయ తారకమై ఒప్పారినదని హృదయ పూర్వకముగా నమ్ముచున్నాను.

★

WITH THE BEST COMPLIMET OF

*Phone No.* 2864 *Grams : VISWANATH*

# Sri Viswanatha Picture Palace

CHILAKALURI PET

Proprietors: Ch. VISWANATHAM

Ch. VENKATESWARLU